www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 27 జనవరి 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత

ప్రజాశక్తి -రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని శివల్లో శుక్రవారం ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన 42 ట్యాబ్‌లను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు చేతుల మీదగా అందజేశారు. హైస్కూల్ హెచ్ఎం కపాలాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూరి సాయిబాబు, ఎర్ర పోతవరం సర్పంచ్ పిల్లి రాంబాబు, ఎంపిటిసి సభ్యులు, విద్యా కమిటీ ఛైర్మన్ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులు

వాడవాడలా గణతంత్ర వేడుకలు

- ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు
- పాల్గొన్న అధికారులు, ప్రతినిధులు

ప్రజాశక్తి-యంత్రాంగం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 75 వ గణతంత్ర వేడుకల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. వేడుకల్లో భాగంగా పలుచోట్ల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. వేడుకల్లో భాగంగా పలు విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు పురస్కారాలు అందజేశారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

అమలాపురం భారత రాజ్యాంగం సమ సమాజానికి దిక్సూచిగా నిలిచి, స్వేచ్ఛ, భావ ప్రకటన, సమాన హోదా, సమాన అవకాశాలు, సమైక్యత భావన, సోదర భావన కల్పిస్తోందని అందరూ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణం నందు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా యంత్రాంగం నిర్వహించింది.ముందుగా అందరికీ 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తదుపరి జిల్లా అభివృద్ధి సంక్షేమంపై ప్రగతి సందేశాన్ని వివరించారు. జిల్లాను వ్యవసాయపరంగా ప్రగతి పథంలో నిలిపేందుకు అవిరళకృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తొలుత బాలయోగి క్రీడా ప్రాంగణం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా గౌరవ వందనాన్ని స్వీకరించారు. తొలుత పోలీస్, ఎన్‌సిసి క్యాడెట్ల సాంప్రదాయ కవాతు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా తొమ్మిది పాఠశాలలకు చెందిన విద్యార్థుల గేయ, నృత్య రూపక సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విరుదలకే మెమెంటోలు బహూకరించారు. 9 ప్రభుత్వ శాఖలకు సంబంధించి శకటాలను ప్రదర్శించారు. శకటాల ప్రదర్శనలో ప్రథమ, డిఆర్‌డిఎకు ప్రథమ, జిల్లా నీటి యాజమాన్య సంస్థకు ద్వితీయ, వ్యవసాయ,ఉద్యాన శాఖల కు తృతీయ, గృహ నిర్మాణ సంస్థకు నాలుగోబహుమతి దక్కాయన్నారు. పెరేడ్ కమాండర్ ఎం.నర సింహమూర్తిని ఈ సందర్భంగా సత్కరించారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన 378 మందికి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహూకరించడమన్నారు. వ్యాయామ విద్యా ప్రత్యేక పోస్ట్ పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్త్రీనిధి జీవనోపాధులు పెంపుదలకు స్త్రీనిధి ద్వారా 26,136 మందికి రూ.151.91 కోట్ల మీద రుణా లను మెగా చెక్కు లబ్ధిదార మహిళలకు అందించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ కలెక్టరేట్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సీలు కుడిపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్, హితకారిణి సమాజం ఛైర్మన్ కాశీ బాల మునికుమారి, వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్, జిల్లా అడిషన్ ఎస్పి ఎస్.ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం పట్టణ వైసీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అబ్దుల్ కలాం సేవాసమితి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అడ్వైజరీ బోర్డు సభ్యులు కంచుమర్తి బాబురావు, స్థానిక 15వ వార్డు కౌన్సిలర్ దేవి శ్రీనివాస్ పెంటపాటి, బర్ల శ్రీనివాస్, నాయకులు పెద్దిరెడ్డి రాము, గొర్రెల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. అబ్దుల్ కలాం సేవాదళ్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ఈ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. చిన్నారులకు బర్ల శ్రీనివాసు స్వీట్స్, పెన్నులు బహుకరించారు. నాయకులు పాల్గొన్నారు. రామచంద్రపురానికి చెందిన మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 400 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. సుంకరపాలెం -యానాం సరిహద్దు ప్రాంతంలో మోడరన్ విద్యాసంస్థలవిద్యార్థులు జాతీయజెండాతో సమైక్య భారత్ ర్యాలీ నిర్వహించారు. మోడ్రన్ అధినేత లయన్ జి.వి.రావు మాట్లాడుతూ ఈ ఏడాది -కేంద్రపాలితప్రాంతం సరిహద్దులో సమైక్య భారత్ ర్యాలీ చేయడం సంతోషదాయకమన్నారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత దేశభక్తిభావంతో దేశప్రగతికి నడుబిగించాలన్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, ఇంటర్ వైస్ ప్రిన్సిపల్ పిఎస్.ప్రకాష్, ఇంటర్ అకడమిక్ అడ్వైజర్ సిహెచ్.శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి పి.వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ ఎ. గజలక్ష్మి, అంగర పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఐ పరదేశి జాతీయపతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ తదితరులు, పాల్గొన్నారు. **మండపేట** స్థానిక మున్సిపల్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండలంలోని కేశవరం, తాపేశ్వరం గ్రామాలలో పంచాయతీ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఎంపిపి ఉండమట్ల వాసు, సర్పంచ్ పెదపాటి సత్యనారాయణమూర్తి, మున్సిపల్ కమిషనర్ టి.రాంకుమార్, మండల అభివద్ధి అధికారి ఐదం రాజు, కో అప్షన్ సభ్యులు రెడ్డి రాధాకష్ణ, విద్యాదాత పోలిశెట్టి మల్లిబాబు తదితరులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు పిల్లి గణేశ్వరరావు, మాలసాని సీతా మహాలక్ష్మి, మొండి భవాని మురళి, సచివాలయం, మునిసిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆలమూరు** స్థానిక కోర్టు ఆవరణలో సివిల్ కోర్టు జడ్జి దీప దైవ కప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపిడిఒ జాన్ లింకన్ ఆధ్వర్యంలోనూ, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ తహసీల్దార్ ఐ పి శెట్టి ఆధ్వర్యంలోనూ, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సైఎల్.శ్రీను నాయక్ ఆధ్వర్యంలోనూ, గ్రామ పంచాయతీల వద్ద, వివిధ స్కూల్లో సర్పంచులు, పిఎంసి చైర్మన్‌ల ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణలు చేశారు. **ఆత్రేయపురం** మండల పరిధిలోని పలు గ్రామాల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనిల్ కుమార్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, గ్రామ సచివాలయాల వద్ద కార్యాదర్శులు, ప్రభుత్వ పాఠశాలల వద్ద హెచ్ఎం లు జాతీయ జెండాను ఎగరవేశారు. మెర్లపాలెంలో జెడ్‌పి ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ ఆకట్టుకుంది. గ్రామ సర్పంచ్ మెర్ల రాము, జెడ్‌పి పాఠశాల హెచ్ఎం శ్రీహరి జాతీయ జెండాను ఎగరవేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల పాల్గొన్నారు **కాట్రేనికోన** అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ కార్యాలయంలో వై.రాంబాబు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎస్.వెంకటాచలం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎస్.నాగేశ్వరావు విద్యుత్ కార్యాలయం వద్ద ఎలక్ట్రికల్ సబ్ ఇంజినీర్ కాట్రేనికోన, పల్లంకుర్రు పిహెచ్‌సి వైద్యాధికారులు నీలిమ, బి.స్వాతి, ఫిషరీస్ కార్యాలయంలో ఎఫ్‌డిఒ రామకృష్ణ, వెలుగు కార్యాలయం నందు ఎపిఒ శ్రీనివాస్, అగ్రికల్చర్ కార్యాలయం నందు ఎఒ కె. ప్రవీణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి పి.లక్ష్మి, ధర్మారావు, ఎస్ నాగేశ్వరరావు, మండల వైసిపి కన్వీనర్ నల్లా నరసింహ మూర్తి, సర్పంచ్‌లు గంటి వెంకట సుధాకర్, చెల్లి సురేష్ , నాతి అలి వేణి తదితరులు పాల్గొన్నారు కాట్రేనికోన సిద్ధార్థ డిగ్రీ కాలేజీ, శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల, కాట్రేనికోన, చెయ్యేరు, దొంటికుర్రు, కందికుప్ప, హై స్కూల్స్ తదితర చోట్ల గణతంత్ర వేడుకలు జరిగాయి. **ముమ్మిడివరం** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణ లో శుక్రవారం అర్పిఐ నాయకుడు చికురుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం జరిగింది. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు మట్టా సిద్ధార్థ గౌతమ్ తొలుత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎం ఆశీర్వాదం, కుచ్చర్లపాటి తాతంరాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి బుద్ధవందనం చేశారు. కార్యక్రమంలో పంతగడి నరసింహమూర్తి, కవి డప్పు మూర్తి, కాశి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎంపిడిఒ జె. రాంబాబు, నగర పంచాయతీ కార్యాలయం నందు కమిషనర్ జి.లోవ రాజు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సిహెచ్.విజయ శ్రీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ ఆర్.రాంబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.ప్రభాకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మంగా రామ్, గురుకుల పాటశాల ప్రిన్సిపల్ టి. గంగా భవాని గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. పలు పాఠశాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బ్యాంక్‌లు పోస్టు ఆఫీస్ వంటి కార్యాలయాల వద్ద గణతంత్ర వేడుకలు జరిగాయి. **ఉప్పలగుప్తం** మండలంలోని ఆయా గ్రామాలలో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి రాంబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, సర్పంచ్ లు జొన్నాడ శ్రీ దుర్గ, యర్రంశెట్టి రామచంద్రరావు, ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఇఒపిఆర్‌డి కెఎస్.గౌరీ కుమారి, ఉపాధి ఎపిఒ,వి.రాజామణి తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** డివిజనల్ పోలీస్ ఆఫీసువద్ద డిఎస్‌పి కెవి.రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జిడి.కిషోర్ బాబు పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శశాంక, ప్రభుత్వాసుపత్రి వద్ద సూపరింటెండెంట్ నాగేంద్ర, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఇ.మహేశ్వర రావు, ఎంఇఒ కార్యాలయం వద్ద ఎంఇఒ ఎం.హరి ప్రసాద్, సిద్ధార్థ శతాబ్ది డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ కట్టా నాగమోహన్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎఒ రెడ్డి సత్యనారాయణ, విద్యాబాల మందిర్ స్కూల్ వద్ద కరస్పాండెంట్ అనురాధ ప్రియదర్శిని, బాలవిహార్ స్కూల్ వద్ద కరస్పాండెంట్ ఎబిసి.దేవ్, గౌతమి మెరిట్ స్కూల్ వద్ద డైరెక్టర్ నారాయణరావు లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆవిడి గ్రామంలో జరిగిన గణతంత్ర దినోత్సవం లో పంచాయతీ వద్ద సర్పంచ్ రెడ్డి చంటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇఒ రెడ్డి నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ధూళి సూరిబాబు, కొత్తపేట ప్రభుత్వాసుపత్రి పాలకమండలి సభ్యులు పల్లి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో పాల్గొని జెండా వందనం చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి, మంత్రి తదితరులు



సుంకరపాలెం-యానాం సరిహద్దుల్లో 400 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న బాల,బాలికలతో కలెక్టర్, మంత్రి తదితరులు



కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ



రామచంద్రపురంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రసంగిస్తున్న పిల్లి సూర్యప్రకాష్



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మండపేట మున్సిపల్ చైర్‌పర్సన్ దుర్గారాణి



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఆలమూరు తహశీల్దార్ శెట్టి



కాట్రేనికోన ఎంపిడిఒ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

ఉత్తమ సేవా పురస్కారాల అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉద్యోగ విధి నిర్వహణలో ప్రతిభకు నిదర్శనంగా ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ చేతుల మీదుగా అందజేశారు.

అమలాపురం జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి కె.కాశీ విశ్వేశ్వరరావు ప్రతిభా పురస్కారం అందుకున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఫొటోగ్రాఫర్ గా విధులు నిర్వహించినందుకు మానుపాటి సతీష్ కుమార్ ఉత్తమ సేవా పురస్కారం అవార్డు అందుకున్నారు.అల్లవరం మండలం ఎంపిడిఒబిఎస్ఎస్.కృష్ణమోహన్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఆయనను పలువురు అభినందించారు. **అమలాపురం రూరల్** తాండవపల్లి గ్రామ సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఏసుబాబుకు వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీప తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. **రాజోలు** తహశీల్దార్ బి.మురళీ ముక్తేశ్వరరావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. రెవెన్యూ సిబ్బంది తదితరులు ఆయన్ను అభినందించారు. **మండపేట** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు మండపేట మండలంలో పలువురు అధికారులు ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, మండల పరిపాలన అధికారి విఎన్ ప్రసాద్, ఇప్పనపాడు, వెలగతోడు, ఏడిద గ్రామ పంచాయతీల కార్యదర్శులు సుబ్బారావు, వర్మ, వీర్రాజు, జూనియర్ అసిస్టెంట్ గోపాల్, పలువురు సచివాలయ ఉద్యోగులు ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. **ఆత్రేయపురం** అత్యుత్తమ సేవలకు ఆత్రేయపురం ఎంపిడిఒ నాతి బుజ్జి, పంచాయతీ రాజ్ డిఇ ఆనందరాజు, ఎఇ వీరభద్రరావు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు. **రామచంద్రపురం** విజ్ఞాన శాస్త్రంలో జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యంకు, రామచంద్రపురం ఎలక్ట్రికల్ ఎఇ ఎంవి.రమణకు, రామచంద్రపురం ఎటిఒ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ సుభాషిణి, వెంకటాయపాలెం విఎఎ పి. రేవతి, కె.గంగవరం మండల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుడు పివి.బ్రహ్మానందం, డిప్యూటీ తహశీల్దార్ మురళీకృష్ణ, విఆర్ఎ ఎన్.సూరిబాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జిటిఎన్ సాగర్, ఆరోగ్య మిత్ర అన్యం వీరన్న ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. **కాట్రేనికోన** ఎలక్ట్రికల్ ఎఇగా పని చేస్తున్న బి.నాగేశ్వరరావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. విశాఖలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎపిఇపిడిసిఎల్ సిఎండి (ఐఎఎస్) పథ్వీ తేజ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ అవార్డుకు ఎంపికైన నాగేశ్వరరావుకు కాట్రేనికోన విద్యుత్ కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు. **ఉప్పలగుప్తం** చల్లపల్లి విఆర్ఒ గా పనిచేస్తున్న మహాదశ శ్రీ రామ్ (బాబి) కి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. పలువురు ఆయనను అభినందించారు.




కలెక్టర్ హిమాన్షు శుక్లా నుంచి అవార్డు అందుకుంటున్న కలెక్టరేట్ ఎఒ కాశీవిశ్వేశ్వరరావు

విఆర్ఒ దుర్గాప్రసాద్‌కు ఉత్తమ బిఎల్ఒ పురస్కారం

అమలాపురం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా నుంచి ఉత్తమ బిఎల్ఒ పురస్కారానికి అల్లవరం మండలం తాడికోన గ్రామ రెవెన్యూ అధికారి యింటి హరిదుర్గా ప్రసాద్ ఎంపికయ్యారు. విజయవాడలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా దుర్గాప్రసాద్ ఉత్తమ బిఎల్ఒ పురస్కారాన్ని అందుకున్నారని అల్లవరం తహశీల్దార్ ఎన్ఎస్ఎస్. ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



విజయవాడలో గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న దుర్గాప్రసాద్





సతీష్,ఫొటోగ్రాఫర్



ఏసుబాబు,సర్పంచ్,తాండవపల్లి



కృష్ణమోహన్, ఎంపిడిఒ



సుబ్రహ్మణ్యం, జిల్లా సైన్స్ అధికారి



సుభాషిణి,అసిస్టెంట్ ట్రెజరీ అధికారి



ప్రశంసా పత్రం అందుకుంటున్న చల్లపల్లి విఆర్ఒ బాబి



అవార్డులు అందుకున్న 'మండపేట' మండల అధికారులు

నేరాలు ఘోరాలు

రూ.1.27 లక్షలు కాజేసిన వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఇబ్బందిలో ఉన్న ఒక మహిళకు న్యాయం చేయిస్తానని నమ్మబలికి ఆమె నుంచి రూ.1.27 లక్షలు సొమ్ము కాజేసిన కేసులో సామర్లకోటకు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ సురేష్ తెలిపారు. పట్టణానికి చెందిన కమ్మిల శ్రీనివాసు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఒక మహిళతో అధికారుల వద్ద తనకు చాలా పలుకుబడి ఉందని, ఆ సమస్యను పరిష్కారం చేస్తానని నమ్మించారు. తెలుగు మహిళ వద్దనుంచి కొంత సొమ్మును తీసుకొని ఆమె నిలదీయగా అతడు ఆమెను మరలా భయపెట్టి మరికొంత సొమ్ము కాజేసినాడన్నారు. ఆ మహిళ వద్ద నుండి మొత్తం రూ.1,27,000 నిందితుడు కాజేసినట్లు బాధితురాలు చేసిన ఫిర్యాదుపై సామర్లకోట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి సిఐ శ్రీనివాస్ కాకినాడ న్యాయస్థానం ముందు హాజరు పరిచామన్నారు. అతనికి కోర్టు రిమాండు విధించినట్లు సిఐ సురేష్ వివరించారు.

సారా తయారీ కేంద్రంపై దాడులు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

పట్టణంలో సారా తయారీ కేంద్రంపై ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం ఆకస్మిక దాడులు జరిపినట్లు ఎస్ఇబి సిఐ బి.వెంకటేశ్వరరావు తెలిపారు. రైల్వే స్టేషన్ సమీపంలో పిఠాపురం మండలం జల్లూరుకు చెందిన గంజా గంగాధర్ అరెస్ట్ చేసి 30 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సారా తయారీకి సిద్ధం చేసిన 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు.

పులిమేరులో 150 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని పులిమేరులో అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆశ్రమ యోగ గురువు మసిముక్కల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 150 మందికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మిల్లెట్స్ టిఫిన్‌తో పాటు ఆయుర్వేద వంటకాల వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల అచ్యుతరామయ్య, మల్లిక్, బుల్లయ్య, నాని, సుందర రెడ్డి రాజు, తోట శేషారావు తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ వాష్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ స్టేషన్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర మాట్లాడుతూ యూనిసెఫ్ సౌజన్యంతో దీన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చైర్‌పర్సన్ తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత ద్వారా రోగాలు సోకకుండా నిరోధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం భ్రమరాంబ, సిఒలు శ్రీదేవి, ఉమా పార్వతి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆరేళ్ల వీరరాఘవ, విడదాసరి రాజా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బండారు సత్యానందరావు

వచ్చే ఎన్నికల్లో జగన్‌కి ప్రజలే బుద్ధి చెబుతారు

ప్రజాశక్తి-ఆలమూరు

త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్‌కి ప్రజలే బుద్ధి చెబుతారని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని చొప్పెల్లలో టిడిపి శ్రేణులతో ఆయన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన విజయం సాధిస్తాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మెర్ల గోపాలస్వామి, నాగిరెడ్డి వెంకటరత్నం, గొడవర్తి బాబి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అంగర ఎస్ఐగా పరదేశి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం


అందే పరదేశి, ఎస్ఐ

కపిలేశ్వరపురం మండలం అంగర పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా అందే పరదేశి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన అమలాపురం ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై అంగర వచ్చారు ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ జి.చంటి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన పరదేశి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

ఉప్పలగుప్తం ఎస్ఐగా జోషి


కెఎం.జోషి, ఎస్ఐ

ఉప్పలగుప్తం ఉప్పలగుప్తం ఎస్ఐగా కెఎం.జోషి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జోషి ఇప్పటి వరకు అమలాపురం టౌన్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐ గా పనిచేసిన జి.వెంకటేశ్వరరావుకు సిఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన జోషిని పలువురు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ జోషి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని కోరారు.

కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన


అమలాపురంలోని గడియార స్తంభం సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

బిజెపి మతోన్మాద, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు మాట్లాడుతూ బిజెపి దేశ సంపద మొత్తం కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందని విమర్శించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్పొరేట్లకి ఊడిగంచేస్తున్న బిజెపి మతోన్మాద విధానాలు నశించాలని దుయ్యబట్టారు. ఒక పక్క దేశ సంపదని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ మరోపక్క కులం, మతం పేరుతో దేశంలో మతకలహాలు సృష్టిస్తూ దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై దాడులకు తెగబడుతోందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు జరపాలని, మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల రుణమాఫీ చేసి రుణవిమోచన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనం రూ.26 వేలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం రెండు వందల రోజులకు పెంచాలని రోజుకు 600 వేతనం ఉండేటట్టు చూడాలని రెండు పూట్ల పని రద్దు చేయాలని బడ్జెట్లో రూ.2 లక్షల కోట్ల కేటాయింపులు జరపాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, సాగులో ఉన్న కౌలు రైతులందరికీ పంట నష్టపరిహారం, పంటల బీమా పరిహారం చెల్లించాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శులు జి.దుర్గాప్రసాద్, ఎస్.బలరాం కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు ఎల్ఐసి యూనియన్ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులు హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తున్నటువంటి బిజెపి విధానాలు నశించాలన్నారు. 75 ఏళ్ల గణతంత్ర స్వాతంత్ర్య ఫలాలను ప్రజలకు అందకుండా పోతున్నాయన్నారు. నేటికీ పేదరికం పెరుగుతూనే ఉందన్నారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలంతా ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిబత్తుల తులసీరావ్ రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గెడ్డం విజయకుమార్, శెట్టిబత్తుల బాబ్జి, కాశి శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ కన్వీనర్ కె.శంకర్, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడి శ్రీరాం మూర్తి, బి.వెంకట్రావ్, రాఘవుల లక్ష్మణ్, డాక్టర్ బాబు, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం కాపాడాలి

ప్రజాశక్తి -మామిడికుదురు



మాట్లాడుతున్న కె.కృష్ణవేణ

ప్రభుత్వం ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా ఉద్యోగుల హక్కులు కాపాడాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణ వేణి కోరారు. మామిడికుదురు ఎస్ సి. కమ్యూనిస్ట్ హాలు లో శుక్రవారం మండల శాఖ అధ్యక్షురాలు ఎన్. అన్నపూర్ణ అధ్యక్షతన విజయోత్సవ సభ జరిగింది. సమ్మెకు సంఘీభావం తెలిపిన ప్రజాసంఘలకు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, సర్పంచ్‌లకు, ప్రజలకు అంగన్‌వాడీలు ధన్యవాదాలు తెలిపారు. అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు బండి వెంకటలక్ష్మి మాట్లాడుతూ సమస్యలు హామీలు అమలుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఐద్వా మండల అధ్యక్షురాలు వరలక్ష్మి, జి.సూర్య కాంతం, కెవి.లక్ష్మి, డివి.సరోజినీ, యుటిఎఫ్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండపేట మున్సిపల్ కమిషనర్ రామకుమార్ బదిలీ

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్రంలోని పురపాలక సంఘాలు కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది. మండపేట మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్ ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గ్రేటర్ విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.రాము మండపేట కమిషనర్ నియమితులయ్యారు. మండపేట మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్ పట్టణాభివద్ధికి విశేష కృషి చేశారు.


మగటపల్లిలో నియామక పత్రాలు అందుకుంటున్న చిన్నం, పెదపూడి

టిడిపి నాయకులకు నియామకపత్రాల అందజేత

ప్రజాశక్తి-మామిడికుదురు

టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా అంబాజీపేట మండలం ఇరుసుమండకు చెందిన చిన్నం బాల విజయారావు, కె.పెదపూడి కి చెందిన పెదపూడి శ్రీనివాసరావు లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు పంపిన నియామక పత్రాలను శుక్రవారం మగటపల్లి లో నియోజకవర్గ టు మెన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు అందజేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న విజయారావు, శ్రీనివాసరావు లు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల విజయానికి, పార్టీ పురోభివద్ధి కి కషి చేస్తామన్నారు. తమ నియామకం నకు సహకరించిన చంద్రబాబు, లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, టు మెన్ కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.


పాల్గొన మంత్రి విశ్వరూప్, ఎంఎల్‌సి తోట తదితరులు

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక వాణీమహల్ జంక్షన్‌లో రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను శుక్రవారం మంత్రి విశ్వరూప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, పండుల రవీంద్ర బాబు, ఇజ్రాయెల్, వైసిపి నాయకులు జూపూడి ప్రభాకరరావు, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు, రెడ్డి రాజబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలను పట్టణ నడిబొడ్డున ప్రతిష్టించిన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ను అభినందించారు. ఈ మహనీయుల చరిత్రను రాబోయే తరాలు తెలుసుకునే విధంగా ప్రతి పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసి వారి ఆశయాలు కొనసాగించేందుకు కషి చేయాలన్నారు. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలు ఒకే చోటలేవని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు చొరవతో మండపేట నడిబొడ్డున ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు దీనిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి నాయకుడు తమ పరిధిలో విగ్రహాలు ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ను గెలిపించుకొని ఆయన రుణం తీర్చుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పట్టణ వైసిపి కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, ఏడిద సర్పంచ్ బురిగ ఆశీర్వాదం, పలివెల సుధాకర్, వల్లూరి రామకృష్ణ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవ వనరుల కేంద్రంలో శిక్షణ

ప్రజాశక్తి-మామిడికుదురు

వ్యవసాయం అనుబంధ రంగాలు, గ్రామీణాభివద్ధి తదితర అంశాలపై మామిడికుదురు బోయి బీమన్న మానవ వనరుల కేంద్రంలో శుక్రవారం ఎన్‌జిఒ శిక్షణ కార్యక్రమం జరిగింది. కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై జిల్లాలోఇప్పటి వరకు 800మందికి శిక్షణ ఇచ్చామని నాబార్డ్ ఎజిఎం డా.వైవి.సోము నాయుడు అన్నారు. సబిడీ రుణాలతో మహిళలు, చేతి వత్తి వాళ్ళను పోత్స హిస్సున్నామనారు. నాబార్డ్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అందిసున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కె గంగాధర్, ఎస్‌బిఐ ఎజిఎం ఉమాశంకర్ తదితరుల పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి

ప్రజాశక్తి-ముమ్మిడివరం



ఆసరా చెక్కు లబ్ధిదారులకు అందజేస్తున్న ఎంఎల్ఎ సతీష్‌కుమార్

డ్వాక్రా మహిళలను ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తోందనిముమ్మిడివరం ఎంఎల్ఎ మరియు వైసిపి జిల్లా అధ్యక్షుడు పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో నగర పంచాయతీ ఛైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం వైఎస్ఆర్ ఆసరా పథకం నాల్గో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ డ్వాక్రా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మహిళలను అన్ని రంగాలలోను అభివద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాలకు రూ.10.81 కోట్ల చెక్కును మహిళలకు అందజేశారు. అంతే కాకుండా నియోజక వర్గానికి సంబంధించి 160 కోట్ల రుణాలను మహిళలకు ఆర్థిక చేయూతనందించిన ఘనత తమదే నన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలు సిఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంఎల్ఎ సతీష్ కుమార్ ను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి కోలా గంగాభవాని, జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు, హితకారిణి సమాజం ఛైర్మన్ కాశి మునికుమారి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఖాదర్ వలీ మరియు వైసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసే వ్యక్తిగా సిఎం గుర్తించారు

ప్రజాశక్తి-మామిడికుదురు


మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి

ప్రజలకు మేలు చేసే వ్యక్తిగా సిఎం జగన్ గుర్తించి, అవకాశం కలిపించారని పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. పెదపట్నంలంక లో శుక్రవారం మండలశాఖ అధ్యక్షులు కొమ్ముల రాము అధ్యక్షతన మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. జెడ్‌పిటిసిగా, జెడ్‌పి ఛైర్మన్ గా గుర్తించిన కార్యకర్తలకు రుణపడి ఉన్నానన్నారు. ఏక పక్ష ధోరణిలో కాకుండా కార్యకర్తలు మనోభావాలతో ఉమ్మడి నిర్ణయాలతో ప్రణాళికలు రూపొందించి పనిచేస్తానని హామీ ఇచ్చారు. సమావేశం లో రాష్ట్ర వై సి పి అధికార ప్రతినిధి జక్కంపూడి తాతాజీ, బి.దొడ్డవరం సర్పంచ్ శివ రామ సుబ్రహ్మణ్యం, కుసుమ శ్రీధర్, తొరం భాస్కర్ తదితరులు పాలుగున్నారు.

కేశవరంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట


కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల

మండలంలోని కేశవరం గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ 2వ రోజు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు టిడిపి నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ నమ్మే ప్రసక్తే లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చేది గోరంత... దోచేది కొండంత అన్నారు. ప్రతీ వస్తువుపై ధరలు పెంచి ప్రతీ కుటుంబంపై ఆర్థిక భారం మోపారన్నారు. వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలోని శుక్రవారం ఉదయం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జీఎంసి బాలయోగి క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిపాలనాధికారి మునిస్వామి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొన్నారు. అనంతరం పరిపాలనాధికారి మునిస్వామి, ఎంఎల్ఎ శ్రీనివాస్ అశోక్, ఎస్పి రఘునాయగం త్రివర్ణ రంగుల బెలూన్స్, శాంతికపోతాలను ఎగురవేశారు. యానాం పోలీసుశాఖ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇందుపల్లి రామకృష్ణ, సిఐ షణ్ముగం పాల్గొన్నారు.

త్వరలో ఓఎన్‌జిసి నష్టపరిహారం అందజేత

ప్రజాశక్తి - యానాం

యానాం మత్స్యకారులకు రావాల్సిన ఓఎన్‌జిసి వేట నష్ట పరిహారానికి సంబంధించిన నిధులు త్వరలో మత్స్యకారుల ఖాతాలో జమ అవుతాయని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అందరి సహకారంతో ఈ సమస్య పరిష్కారమైందన్నారు. మత్స్యకారులు తమ ఖాతాలో పడిన డబ్బులను ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వనవసరం లేదని తెలిపారు. ఎవరైనా మిమ్మల్ని డబ్బులు ఇవ్వమని అడిగితే పోలీసులకు గాని, తనకు గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.

జిజిహెచ్ఓ సిబ్బంది చర్చలు సఫలం

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రభుత్వాసుపత్రి వద్ద జనవరి మూడో తారీకు నుంచి శుక్రవారం వరకు సుమారు 23 రోజులపాటు ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కారం కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పరిష్కారం కోసం పుదుచ్చేరి ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు స్థానిక అధికారులతో చర్చలు జరిపారు. పరిపాలనాధికారి మునిస్వామి, వైద్య శాఖ అధికారి డిడి రవిశంకర్ పుదుచ్చేరి ఉన్నత స్థాయి అధికారులతో జరిపిన చర్చలు ఫలితంగా వచ్చే నెల 19వ తారీకు లోపు పెండింగ్‌లో ఉన్న 42 నెల జీతాలు ఇచ్చేందుకు, ఉద్యోగ భద్రత, పదోన్నతి తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు యానాం జిజిహెచ్ ఔట్సోర్సింగ్ సిబ్బంది తెలిపారు. పుదుచ్చేరి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన చర్చలతో నైనా తమకు వేతనాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. లేకుంటే మళ్లీ దీక్షకు దిగుతామని చెప్పారు. చర్చలు ఫలించడంతో శుక్రవారం మధ్యాహ్నం నుండి విధులకు హాజరవుతున్నామని తెలిపారు. 23 రోజులపాటు దీక్షలో సంఘీభావం తెలిపిన ప్రజా ప్రతినిధులకు, ఇతర పెద్దలకు, వివిధ పార్టీ ల నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు.


జి.అగ్రహారంలో బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న జన సేన నాయకులు

అగ్ని ప్రమాద బాధితులకు రూ.50 వేల సాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన జనసైనికుని కుటుంబానికి అమలాపురం పార్లమెంట్ జనసేన పార్టీ ఇంఛార్జి డిఎంఆర్.శేఖర్ శుక్రవారం రూ.50 వేల సాయం అందజేశారు. గురువారం అర్ధరాత్రి అమలాపురం మండలం గున్నేపల్లి అగ్రహారం గ్రామంలో జనసైనికుడు బొలిశెట్టి శివ ఇళ్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. సర్వం కోల్పోయి నిరాశ్రయుడైన శివ కుటుంబానికి జనసేన శ్రేణులు తక్షణ సాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ళ నాగ సతీష్, నాయకులు లింగోలు పండు, ఆర్‌డియస్.ప్రసాద్, పోలిశెట్టి బాబులు, డాక్టర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగ మానస, అల్లాడ రవి, నల్లా వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నూతిమెరకలో బాధిత కుటుంబానికి ..


సాయం అందజేస్తున్న శెట్టిబలిజ సంఘం

కొత్తపేట కొత్తపేట శివారు చిన రాముడు నూతి మెరక లో యణమదల కృష్ణనివాసం ఉంటున్న రేకు షెడ్డు ఇల్లు శుక్రవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సంఘం వారు ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5వేల నగదు మరియు 50 కేజీల రైస్ ను అందించారు. ఈ సహాయ కార్యక్రమంలో కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ వయస్సు పెంచాలని డిమాండ్

- 98 డిఎస్‌సి, ఎంటిఎస్ ఉపాధ్యాయులు
- వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి-మండపేట


1998 డిఎస్‌సి, ఎంటిఎస్ ఉపాధ్యాయులు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచి, రెగ్యులర్ చేయాలని మంత్రి విశ్వరూప్ కు పలువురు ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండపేటలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల ఆవిష్కరణకు విచ్చేసిన ఆయనకు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. 25 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం 4072 మంది ఉపాధ్యాయులకు ఎంటిఎస్ ఉపాధ్యాయులుగా ప్రభుత్వం నియమించిందన్నారు. అయితే ప్రస్తుతం ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన వారందరికీ వయస్సు ఎక్కువ అవ్వడంతో రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లు పెంచి రెగ్యులర్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉద్యోగాలు పొందినారు రెండు మూడు నెలలకే రిటైర్మెంట్ అవుతుండడంతో ఉపాధ్యాయులకు అటు సమాజంలోను, కుటుంబాలలోను మానసికక్షోభ ఎదుర్కోవాల్సి వస్తోందని వారందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ 4072 మంది ఉపాధ్యాయుల కుటుంబాలపై సుమారు 70 వేల మంది ఆధారపడి జీవిస్తున్నారని సిఎం జగన్ ఇచ్చిన ఉద్యోగాలకు సార్థకత ఉండాలంటే కనీసం ఉద్యోగంలోచేరి 3, 4 సంవత్సరాలు పనిచేసిన తర్వాత రిటైర్మెంట్ ఐతే ఇచ్చిన ఉద్యోగాలకు సార్థకత, సంతప్తి ఉంటుందన్నారు. మంత్రి విశ్వరూప్ వారు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఈనెల 31న క్యాబినెట్ సమావేశముంది , మీ యొక్క సమస్యను సిఎం జగన్ దష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటిపల్లి రాంబాబు, టివివి.సత్యనారాయణ, జి.వెంకటరావు, వి.సుబ్బారావు, డి.సత్యనారాయణ, టి.రమణ తదితరులు పాల్గొన్నారు.

బిసి సాధికారత టిడిపితోనే సాధ్యం

అమలాపురం పార్లమెంటు ఇన్‌ఛార్జి హరీష్ బాలయోగి

ప్రజాశక్తి -మామిడికుదురు

బిసి అభ్యున్నతి, సాధికారత టిడిపితోనే సాధ్యమని అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి అన్నారు. పి.గన్నవరంలో జయహో బిసి సదస్సుకు శుక్రవారం ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఒకవైపు కార్పొరేషన్ రుణాలు, మరోవ్కెపు నామినేటెడ్ పదవులతో నిత్యం బిసిల పక్షాన నిలబడిన పార్టీ టీడీపీయేనని అని గుర్తు చేశారు. బిసిలంతా టిడిపితోతో కలిసి నడవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నామన రాంబాబు, డొక్కానాథ్ బాబు, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పి.గన్నవరంలో మాట్లాడుతున్న హరీష్